

శుక్రవారం యాదాద్రి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న గవర్నర్ తమిళిసై

# ఘనంగా యాదాద్రి బ్రహ్మోత్సవాలు

## పాల్గొన్న గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్

**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవాలలో శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేకంగా వివిధ అవతారాలలో అలంకార సేవలో ఉదయం, సాయంత్రం సేవపై ఊరేగిస్తున్నారు. 4వ రోజు శుక్రవారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని వటపత్రసాయి అలంకారంలో వజ్రవైడూర్యాలు, వివిధ రకాల పుష్పాలతో, వటపత్రాలతో నయనమనోహరంగా, ముగ్ధమనోహరంగా అలంకరించి వేదమంత్రాలు, వేదపారాయణలు, మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభంగా ఆలయ తిరువిధుల్లో సేవపై ఊరేగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆకులపై స్వామి పవళించి తల్లి గర్భంలోని లోకము లన్నంటికి పాదారవిందము చేత నోటిద్వారా అమృ తము అందిస్తూ కాపాడిన శ్రీమన్నారాయణ తత్త్వము గోచరిస్తుందని, వటపత్రశాయి అలంకార విశిష్టతను ఆలయ అర్చకులు వివరించారు. 27వ తేదీన ఎదుర్కోలు, 28న తిరుకళ్యాణం, 1నరథోత్సవం నిర్వహించనున్నారు.

**ఉత్సవాల్లో పాల్గొన్న గవర్నర్ తమిళ్ సై సౌందర్ రాజన్**

యదాద్రి శ్రీలక్ష్మి నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు నాలుగో రోజు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ్‌సై సౌందర్ రాజన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూర్ణకుంభ స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేసిన అనంతరం బ్రహ్మోత్సవాలల్లో భాగంగా వటపత్ర సాయి అలంకారంలో శ్రీ స్వామి వారి అలంకరణ కార్యక్రమంలో గవర్నర పాల్గొన్నారు. గవర్నర్ వెంట జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, వివో గీత తదితరులు పాల్గొన్నారు.

# సిడబ్ల్యుసిలో నామినేటెడ్ సభ్యులు!

## కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు పూర్తి స్వేచ్ఛ

## రాయ్‌పూర్ కాంగ్రెస్ ప్లీనరీలో తీర్మానం

**రాయ్‌పూర్, ఫిబ్రవరి 24:** కాంగ్రెస్ అత్యున్నత నిర్ణాయక వ్యవస్థ వర్కింగ్ కమిటీకి ఎన్నికలు లేవని పార్టీ హైకమాండ్ స్పష్టంచేసింది. ఇందుకు సంబంధించి శుక్రవారం రాయ్‌పూర్‌లో సమావేశం అయిన పార్టీ స్టీరింగ్ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేకు వర్కింగ్ కమిటీసభ్యుల నియామకాలకు పూర్తి స్వేచ్ఛనిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించింది. దీనికితోడు గాంధీ కుటుంబీకులుకూడా వర్కింగ్ కమిటీ సమావేశాల్లోను, కీలకమయిన పార్టీ అంశాలను చర్చించేక్రమంలో దూరంగాన్నారు. అంతేకాకుండా వారు ఈమధ్యాహ్నాం తర్వాత మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. ఐఎసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా కాంగ్రెస్‌పార్టీ ముందు ఆవైపు దృష్టిసారించాల్సిన అవసరం ఎంతో ఉందని, రెండున్నర గంటలపాటు జరిగిన ఈ స్టీరింగ్‌కమిటీ సమావేశాల్లో నాయకులు వారి అభిప్రాయాలు చెప్పారని, మెజార్టీ నేతలు ఎన్నికలు వద్దనే అభిప్రాయం చెప్పినట్లు జైరామ్‌రమేష్ వివరించారు. సమావేశంలో పాల్గొన్న 45 మంది సభ్యులు ఏకగ్రీవంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేకే వర్కింగ్ కమిటీ సభ్యుల నియామకం అధికారాలను అప్పగిస్తూ తీర్మానించినట్లు తెలిపారు. గాంధీ కుటుంబీకులను సంప్రదించారా అన్న ప్రశ్నపై జైరామ్‌మాట్లాడుతూ ఎలాంటి విడియోసమావేశం లేదని, కొన్ని వార్తలు కూడా చూసానని, అవన్నీ నిరాధారమని, ఎలాంటి జూమ్ సమావేశం లేదని, మొత్తం 45 మంది సభ్యులు పాల్గొని ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నట్లుతెలిపారు. రానున్న రెండురోజుల్లోకూడా పార్టీ మరిన్నికీలకమైన సవరణలు తెస్తుందని చెప్పారు. మొత్తం 16 అధికరణాలు, 32 నిబంధనలను సవరించారని వాటిలోముఖ్యమైనవి 50శాతం రిజర్వేషన్లు ఎస్సీఎస్టీ ఒబిసి మైనార్టీలు, మహిళలు, యువతకు అందులోనూ 50 ఏళ్లలోపున్నవారికి కేటాయించాలని నిర్ణయించినటున లతెలిపారు. మాజీప్రధానులు అందరికీ వర్కింగ్‌కమిటీలోశాశ్వత సభ్యత్వం ఇవ్వాలనినిర్ణయించారు. 2024 ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఫోకస్‌మొత్తంఎన్నికల వ్యూహాలపైనే ఉండాలని నిర్ణయించినట్లు తెలిపారు. గాంధీ కుటుంబీకులు ఈసమావేశాలకు రాకపోవడానికి ముఖ్యకారణం పార్టీ పరంగా అధ్యక్షుడు ఖర్గేకు పూర్తి స్వేచ్ఛనిచ్చేందుకేనని తెలిపారు. వచ్చేరెండురోజుల్లో పార్టీ ఆరు తీర్మానాలను ఆమోదిస్తుంది. ఇవి రాజకీయం, ఆర్థిక రంగం, అంతర్జాతీయ వ్యవహారాలు, రైతులు, సామాజిక న్యాయం, యువత సాధికారతపై ఉంటాయని జైరామ్ రమేష్ తెలిపారు. శనివారం ఖర్గే, సోనియాగాంధీ ఇరువురూ ప్లీనరీ సెషన్‌లో ప్రసంగిస్తారు. ఆదివారంమాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ప్లీనరీ సెషన్‌లో పాల్గొని మాట్లాడతారు.

**ప్రాంతీయ మిత్రులతో పొత్తులకోసం కాంగ్రెస్ వ్యూహం**

సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఇపుడు ప్రాంతీయ మిత్రులను అక్కున చేర్చుకోవాలని కసరత్తులుచేస్తోంది. కాంగ్రెస్ ప్లీనరీ సందర్భంగానే రానున్నపార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని కట్టడిచేసేందుకు భావసారూప్యత ఉన్న అన్నిప్రాంతీయ పార్టీలను కలుపుకుని వెళ్లాలని నిర్ణయించింది. ఇందులోభాగంగానే కోల్‌కత్తాలో మమతా బెనర్జీ, బీహార్‌లోనితీష్‌కుమార్, తెలంగాణలో కె.చంద్రశేఖరరావులను కూడా కలుపుకుని వెళ్లేందుకు వ్యూహరచనచేస్తోంది. ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ రెండురోజులక్రితమే టిఎంసితో కొత్త యుద్ధానికి తెరతీసారు. కాంగ్రెస్ కమిటీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ వీరప్పమొయిలీ ఈ పొత్తులు, కూటమి, భాగస్వామ్యాల వ్యవహారాలను చూస్తున్నారు.




స్టీరింగ్‌కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత జైరాం రమేష్

# వీధికుక్కలు

≫ వడం చెప్పుకోదగ్గ అంశం. హైదరాబాద్‌లోని అంబర్‌పేట్‌లో నాలుగేళ్ల పసిబాలుడిపై నాలుగు రోజుల క్రితం వీధి కుక్కలు దాడిచేసి దారుణంగా చంపేయడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఘటనపై మున్సిపల్, ఐటి మంత్రి కెటిఆర్ సహా నగరమేయర్ విజయలక్ష్మీ తదితరులు స్పందించి వీధి కుక్కల బెడదను తొలగించేందుకు చర్యలు చేబట్టాలని అధికారులను ఆదేశించడం తెలిసిందే. అయితే క్షేత్రస్థాయిలో వున్న పరిస్థితులు ఇందుకు భిన్నంగా వున్నాయని చెప్పాలి. హైదరాబాద్ సహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో వీధి కుక్కల బెడద ఈనాటిది కాదు. దశాబ్దాల తరబడి ఈ సమస్యవున్నా గతంలో ప్రమాదకరంగా మారిన వీధి కుక్కలను కరెంటు షాక్‌తో చంపేసే విధానం వుండేది. అయితే దీనిపై జంతు ప్రేమికులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఈ విధానానికి స్వస్తి పలికి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేబట్టారు. అయితే దీనికి లెక్కాపత్రం అనేది లేకపోవడంతో ఎన్ని కుక్కలకు ఆపరేషన్లు చేశారు...? ఎన్నింటికి చేయలేదు...? అనే వివరాలు ఎవరివద్దా లేకుండా పోయాయి. ఈ విషయంలో ఆయా ప్రాంతాల మున్సిపాలిటీ, గ్రామపంచాయితీ అధికారులు కాకి లెక్కలు చెబుతున్నా వాస్తవంలో వున్నవి మాత్రం దీనికి విరుద్ధంగా వున్నాయి. హైదరాబాద్ మహానగరం వరకే వస్తే ఇక్కడ ఐదు లక్షల 70 వేల వీధి కుక్కలు వున్నాయని అధికార గణాంకాలు చెబుతున్నాయి. వీటిలో ఆరోగ్యంతో వున్నవి ఎన్ని? అనారోగ్యంతో బాధపడుతూ ఎవరినైనా కరిస్తే దీనివల్ల రేబిస్ వ్యాధి పడేఅవకాశం ఎందరికి వుంది...? అనే వివరాలు ఎవరి వద్ద లేక పోవడం విశేషం. ఇటువంటి ఘటనలు హైదరాబాద్‌లో గతంలోనూ అనేకం జరిగాయని చెప్పాలి. అప్పటి ఘటన సందర్భంగా కూడా అధికారులు మొదలుకొని మేయర్లు, మంత్రుల భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కానీ అవేవి అమలుకు నోచుకోలేదని అంబర్‌పేట్ ఘటన తేటతెల్లం చేసింది. ఇదే సమయంలో వీధి కుక్కల దాడిపై మేయర్‌విజయలక్ష్మీ సహా పలువురు నేతలు చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీధి కుక్కలు ఆకలితో వుండడం వల్లే బాలుడిపైదాడిచేశాయని వారుచెప్పగా దీనిని ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్రంగా ఖండించారు. ఒకవేళ పసిబాలల రక్తాన్ని వీధి కుక్కలు రుచిమరిగితే అప్పుడు ఇటువంటి దాడులు నిత్యం జరిగే అవకాశాలుంటాయని, ఆ సమయంలో వీటిని ఏం చేస్తారని వారు ప్రశ్నించారు. ఇక కుక్కల వల్ల దాడులకు గురయ్యే వారి విషయం అలావుంచితే ఆయా బస్తీలలో రాత్రి వేళలో వందలాది కుక్కలు ఒకచోట చేరి రాత్రి వేళల్లో చేసే హంగామా, పోట్లాట, అరుపుల వల్ల అక్కడి ప్రజలకు కంటిమీద కునుకు వుండడం లేదంటే అతిశయోక్తి కాదు. దీనిపై ఆయా ప్రాంతాల బల్దియా అధి కారులకు ఫిర్యాదు చేస్తే అదిగో వస్తాం...ఇదిగో వస్తాం...అంటూ తప్పించుకుంటున్నారు తప్పిస్తే వాటి బెడదను నివారించలేకపోతున్నారు. ఎప్పుడైనా కుక్కలను పట్టేందుకు బల్దియా అధికారులు వస్తే శునకాలు దొరకకుండా పారిపోతున్నాయి. ఒకటిఅరాదొరికినా వాటికి ఇంజక్షన్లు ఇచ్చి మరుసటి రోజున తిరిగి అదే ప్రాంతంలో వదిలి వేస్తుండడం వల్ల ఎలాంటి ప్రయోజనం వుండడం లేదు. ఇక అంబర్‌పేట్ ఘటన తరువాత రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాలలో వీధి కుక్కల దాడిలో 30 మంది వరకు గాయపడ్డారు. రంగారెడ్డి జిల్లాలో పిచ్చి కుక్క కరవడం గమనార్హం. ఈ కుక్కను స్థానికులు చంపేశారు.

**చాలాచోట్ల వ్యాక్సిన్‌ల కరువు..**

ఇదిలావుండగా కుక్కల దాడిలో గాయపడ్డ వారికి వెంటనే వ్యాక్సిన్ వేయకుంటే రాబిస్ వ్యాధి సోకే ప్రమాదం వుంది. కానీ రాష్ట్రంలోని అనేకచోట్ల వ్యాక్సిన్ ఇవ్వాల్సి వుండగా ఇవి అందుబాటులో లేకపోవడంతో బాధితులు ఎక్కువ వధర చెల్లించి ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఈ విషయంలో సర్కారీ విభాగాలు వెంటనే మేలుకోవాల్సిన అవసరం వుంది. మరోవైపు కుక్కల జనాభా నియంత్రణకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నట్లు సర్కారీ విభాగాలు చెబుతున్నదంతా ఒక హంబక్‌గా నిపుణులు అభివర్ణిస్తున్నారు. సర్కారీ విభాగల అధి కారులు నిజంగా కుక్కలకు సరైన పద్ధతిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసివుంటే రాష్ట్రంలో నేడు పది లక్షలకు పైగా కుక్కలు వుండివుండేవి కావని వారంటున్నారు.

ఇక అనారోగ్యంతో వుండి వాటి వల్ల రాబిస్ వ్యాధి సోకే అవకాశం వున్న కుక్కలను చంపేయడం ఉత్తమని వారంటున్నారు. దీనిపై జంతు ప్రేమికులు వ్యతిరేకించే అవకాశం వున్నా మనుషుల ప్రాణాలు ముఖ్యమనే విషయాన్ని మరువరాదని నిపుణులు అంటున్నారు. కుక్కలకు ఒక పద్ధతి ప్రకారం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేపి, వాటి చెవులకు ట్యాగ్ వేస్తే ఎన్ని ఏప ప్రాంతాలలో ఎన్ని కుక్కలు వున్నాయనే విషయం సులభంగా తెలుసుకోవచ్చని వారంటున్నారు. ఇదే సమయంలో ఆపరేషన్లు చేసిన కుక్కల లెక్కలు కూడా పక్కాగా వుండడం లేదని వారంటున్నారు.

అంబర్‌పేట్ తరువాత వరుసగా వారం రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అనేకచోట్ల వీధి కుక్కల దాడులతో పలువురు గాయపడ్డ విషయాన్ని నిపుణులు ఉదహరిస్తున్నారు. వీధి కుక్కల వల్ల సమస్య మరింత ముదరక ముందే సర్కారు కఠిన చర్యలు చేబట్టాలని వారు కోరుతున్నారు.

# సైఫ్ అరెస్టు

≫ వేధిస్తున్నావంటూ సైఫ్‌కు ప్రీతి మెసేజ్ కూడా చేసిందని తమకు లభించిన ఆధారాలను బట్టి తెలుస్తుందని అన్నారు. అంతేకాకుండా ప్రీతి మానసికంగా ఇబ్బంది పడినందువల్లే ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని ఆయన తెలిపారు. ప్రీతి గదిలో సక్సి నైల్ కొలిన్ అనే ఇంజక్షన్ దొరికిందని గూగుల్‌లో ఇంజన్ గురించి ప్రీతి సెర్చ్ చేసిందని ఆయన తెలిపారు. దర్యాప్తులో భాగంగా ప్రీతిబ్లడ్ శాంపిల్స్ తీశారని టాక్సికాలజీ రిపోర్ట్స్ వచ్చిన తర్వాత పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా ప్రీతి ఆత్మహత్యాయత్నానికి సైఫ్ వేధింపులే ప్రధాన కారణంతో ప్రాథమికంగా నిర్ధారించడం జరిగిందని ఈ ఘనటకు ఎలాంటి రాజకీయ రంగు పులమవద్దని సైఫ్‌కు ఎలాంటి అండదండలు లేవని ఆయన సూచించారు. ముఖ్యంగా పోలీసుల విషయానికొస్తే ప్రీతి తండ్రి ఘటనలకు ముందు పోలీస్ అధికారులకు ఫోన్ చేయడం, మెసేజ్‌లు పంపినా పోలీస్ అధికారులు రియాక్ట్‌కాలేదన్నది అవాస్తవం అని పోలీసుల హెల్ప్ కావాలని తనకున్న సంబంధాలతో ఒరల్‌గాఅడిగారేతప్ప తీవ్రమైన పరిస్థితిలో సంప్రదించలేదని స్పష్టం చేశారు. కాకతీయ మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ అనేది ఇక్కడ చూడకూడదని సీనియర్లతో కూడిన బాసింగ్ అనేది ఇక్కడ ప్రధానంగా ఉందని ఈఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరుపుతామని అలాగే ఫస్ట్ ఇయర్ విద్యార్థులతోకూడా మాట్లాడుతామని ఈ ఘటనలో పోలీస్‌పరంగా ఎలాంటి నిర్లక్ష్యంతో వ్యవహరించలేదని సిపి రంగనాథ్ మీడియా సమావేశంలో తెలిపారు. వరంగల్ మెడికల్ విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యయత్నం కేసులో పోలీసులు కాకతీయ మెడికల్ కళాశాల స్టూడెంట్ సైఫ్‌ను అదుపులోకి తీసుకొని పలు సెక్షన్ల కింద కేసులు నమోదుచేసి 14 రోజుల రిమాండ్ నిమిత్తం ఖమ్మం జైలుకు తరలించారు.

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:24/02/23

| DAY - SINGAM SERIES Dr No:175 | DAY - KUIL SERIES Dr No:175 |
|---|---|
| 1st Prize Rs.100000/- 365462 | 1st Prize Rs.100000/- 782543 |
| 2nd Prize Rs.7000/- 63971 | 2nd Prize Rs.7000/- 48545 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15900 34986 55231 60013 61801 | 03137 18441 38075 39131 49910 |
| 79459 86181 90613 94493 96708 | 60624 66026 83795 95441 97689 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1522 2029 2927 4622 5083 5396 6753 | 0241 0476 1052 1449 2356 3962 5835 |
| 7521 8043 8607 | 6788 7759 8718 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0316 0865 1933 3212 3398 4038 5569 | 1527 1794 2241 2294 3537 3621 5326 |
| 5639 7027 7305 | 5752 6497 9217 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0279 1624 2868 4353 5361 7489 8940 | 0035 1568 2682 3824 5615 7276 9251 |
| 0347 1646 2907 4392 5499 7652 9012 | 0083 1632 2731 3966 6179 7645 9386 |
| 0596 1715 3133 4396 5507 7571 9103 | 0124 1683 2934 3992 6256 7695 9403 |
| 0630 1753 3181 4540 5513 7634 9234 | 0568 1711 2986 4289 6352 7885 9416 |
| 0713 1765 3214 4566 5899 8089 9258 | 0623 1712 3055 4542 6534 7895 9661 |
| 0716 1804 3246 4751 6056 8156 9370 | 0927 1731 3114 4739 6554 8014 9736 |
| 0908 1993 3386 4800 6557 8241 9606 | 0996 2303 3120 4755 6642 8190 9760 |
| 0982 2078 3552 4837 6646 8334 9681 | 1001 2349 3182 4792 6661 8318 9817 |
| 1041 2133 3561 4900 6774 8498 9835 | 1036 2371 3312 4820 6704 8401 9845 |
| 1127 2294 3715 4930 6925 8548 9998 | 1078 2406 3340 4927 6800 8552 9913 |
| 1280 2357 4030 4960 7055 8628 | 1081 2410 3428 5051 6821 8793 |
| 1292 2395 4288 4981 7062 8638 | 1151 2532 3511 5080 6924 8894 |
| 1349 2399 4324 5028 7169 8842 | 1167 2544 3591 5171 6950 8990 |
| 1442 2476 4325 5121 7209 8898 | 1354 2545 3695 5464 7025 9025 |
| 1474 2747 4333 5172 7485 8939 | 1368 2612 3728 5564 7193 9173 |

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:24/02/23

| DAY - ROSA SERIES Dr No:175 | DAY - DEAR SERIES Dr No:175 |
|---|---|
| 1st Prize Rs.100000/- 457139 | 1st Prize Rs.100000/- 236381 |
| 2nd Prize Rs.7000/- 82810 | 2nd Prize Rs.7000/- 56169 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07348 16988 25736 27971 42237 | 17283 29350 39129 56750 59279 |
| 49668 67590 73911 77774 85225 | 80704 82732 85429 88026 93200 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1847 2531 3036 3449 3743 4541 5932 | 2126 2353 2951 5611 5779 5974 6501 |
| 8943 9142 9826 | 7064 7697 8291 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0754 1035 1265 1299 4129 4929 5949 | 2358 2409 3784 4055 7286 8094 8881 |
| 7195 8695 8732 | 9820 9905 9927 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0034 1396 3705 5623 7169 8322 8999 | 0177 1449 2551 5075 6710 7989 9361 |
| 0051 1635 3730 5797 7212 8425 9017 | 0201 1458 2905 5166 6924 8009 9419 |
| 0179 1724 3765 5978 7411 8453 9156 | 0363 1541 3264 5176 7024 8131 9493 |
| 0319 1816 4114 6006 7435 8486 9225 | 0370 1573 3357 5197 7094 8237 9531 |
| 0445 2059 4254 6077 7448 8496 9355 | 0379 1721 3629 5526 7154 8271 9590 |
| 0451 2087 4494 6083 7459 8557 9573 | 0578 1823 3630 5560 7185 8272 9607 |
| 0480 2089 4499 6165 7506 8636 9691 | 0600 1862 4195 5794 7233 8279 9752 |
| 0612 2128 4575 6277 7754 8652 9815 | 0621 2084 4221 5824 7322 8453 9883 |
| 0717 2172 4648 6350 7759 8702 9926 | 0741 2142 4247 5993 7348 8584 9888 |
| 0764 2435 4673 6369 7867 8746 9989 | 0761 2269 4306 6142 7431 8716 9940 |
| 0929 2515 4994 6478 7944 8753 | 0973 2321 4365 6277 7747 8786 |
| 1094 2705 5176 6639 7977 8758 | 0994 2345 4382 6409 7753 8813 |
| 1112 2716 5184 6794 8044 8845 | 1166 2441 4711 6460 7786 8902 |
| 1138 3416 5361 7076 8110 8866 | 1362 2505 4878 6479 7828 8966 |
| 1385 3583 5405 7112 8303 8870 | 1399 2506 4931 6701 7956 8976 |

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:24/02/23

| DAY - THANGAM SERIES Dr No:175 | DAY - VAIRAM SERIES Dr No:34 |
|---|---|
| 1st Prize Rs.100000/- 419728 | 1st Prize Rs.50000/- 521374 |
| 2nd Prize Rs.7000/- 00246 | 2nd Prize Rs.7000/- 71384 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02147 22665 28887 40860 45513 | 11214 19567 28773 43188 62925 |
| 69484 70866 73821 80342 86689 | 71297 80350 84813 88494 98021 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1945 2395 3280 4354 4942 6756 7109 | 0250 0254 2728 2894 2989 4568 4910 |
| 7360 7705 8777 | 5758 6879 7114 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0277 0507 0812 1656 1698 3411 4683 | 0748 1271 2168 3194 3322 3952 5494 |
| 6197 7744 9834 | 6337 9191 9557 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0056 1279 3058 5234 6598 7893 8859 | 0120 1646 3530 4487 5432 7398 8988 |
| 0060 1384 3119 5518 6810 7984 9086 | 0225 2031 3537 4521 5658 7678 9002 |
| 0091 1707 3123 5542 6820 8025 9158 | 0332 2038 3712 4563 5775 7873 9022 |
| 0165 1783 3240 5557 6933 8032 9235 | 0439 2045 3756 4582 5977 7973 9260 |
| 0234 1786 3327 5577 6966 8176 9295 | 0477 2355 3933 4650 6084 8063 9280 |
| 0298 1822 3755 5658 6968 8180 9338 | 0491 2533 4030 4750 6321 8092 9477 |
| 0389 1854 4345 5671 6982 8304 9474 | 0572 2540 4064 4757 6545 8104 9670 |
| 0436 2069 4492 5720 7076 8321 9601 | 0725 2586 4213 4786 6551 8246 9715 |
| 0541 2104 4745 5935 7117 8454 9850 | 0830 2654 4250 4822 6734 8368 9830 |
| 0614 2435 5026 6001 7396 8591 9991 | 0837 2698 4271 4832 6836 8479 9948 |
| 0844 2476 5041 6035 7399 8592 | 0860 2801 4296 4853 7244 8524 |
| 0855 2488 5137 6268 7455 8661 | 0873 3046 4358 5088 7317 8530 |
| 1137 2892 5191 6339 7586 8726 | 1079 3059 4387 5205 7353 8591 |
| 1235 2900 5214 6366 7613 8779 | 1235 3107 4391 5283 7363 8963 |
| 1271 3010 5227 6426 7754 8849 | 1236 3330 4416 5343 7387 8986 |

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:24/02/23

| DAY - NALLANERAM SERIES Dr No:175 | DAY - MANI SERIES Dr No:34 |
|---|---|
| 1st Prize Rs.50000/- 678607 | 1st Prize Rs.50000/- 541114 |
| 2nd Prize Rs.7000/- 70110 | 2nd Prize Rs.7000/- 20000 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00512 26243 28199 30145 30914 | 03395 20906 27291 38700 63658 |
| 32621 70563 75953 82621 91931 | 64128 65044 68088 79636 88921 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1899 2768 2940 3863 4331 6425 6868 | 1492 3006 3498 4801 5072 6365 6667 |
| 8829 8910 9927 | 7490 7718 8742 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1260 2004 2483 3178 4034 4672 5424 | 0085 0281 0289 0961 2431 2938 5595 |
| 6730 7857 8399 | 5975 6232 6834 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0101 1596 3242 4526 6004 7562 9373 | 0068 1653 2799 4209 5573 6822 8778 |
| 0112 2003 3381 4558 6047 7701 9523 | 0078 1740 3018 4327 5705 7232 8812 |
| 0243 2060 3506 4660 6094 7756 9544 | 0408 1756 3052 4406 5757 7238 8861 |
| 0549 2151 3786 4723 6311 7949 9581 | 0434 1835 3065 4462 5806 7270 8953 |
| 0666 2271 3844 4764 6826 8057 9686 | 0458 1952 3118 4491 5917 7324 9093 |
| 0718 2368 3856 4783 6893 8078 9718 | 0517 2031 3219 4842 5944 7359 9309 |
| 0805 2387 3917 4943 6897 8390 9738 | 0749 2118 3470 4979 6030 7459 9391 |
| 0944 2571 3993 4970 7025 8448 9787 | 0803 2134 3574 4988 6036 7834 9463 |
| 0957 2598 4024 5103 7039 8781 9817 | 0862 2189 3625 5012 6121 8092 9661 |
| 1069 2670 4063 5365 7105 9112 9848 | 1175 2279 3685 5054 6125 8118 9994 |
| 1073 2819 4263 5466 7239 9219 | 1343 2358 3722 5091 6143 8221 |
| 1108 3063 4405 5478 7245 9286 | 1367 2490 3820 5206 6318 8468 |
| 1131 3076 4496 5590 7466 9289 | 1444 2553 4006 5311 6358 8544 |
| 1405 3135 4521 5812 7492 9311 | 1604 2713 4053 5377 6441 8618 |
| 1407 3230 4524 5867 7499 9365 | 1649 2785 4130 5539 6627 8680 |

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:24/02/23

| DAY - KUMARAN SERIES Dr No:175 | DAY - VISHNU SERIES Dr No:175 |
|---|---|
| 1st Prize Rs.50000/- 423701 | 1st Prize Rs.50000/- 147139 |
| 2nd Prize Rs.7000/- 77945 | 2nd Prize Rs.7000/- 67742 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16842 30893 44365 49694 58396 | 00574 01764 23718 73293 74576 |
| 61685 63352 64498 82903 94032 | 74610 79942 85997 93976 99910 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0041 0940 1389 3011 3126 3772 3850 | 0359 0722 0774 1176 3350 5174 6164 |
| 5563 7946 8211 | 7485 8461 9792 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0514 1630 1766 2491 2750 2977 3176 | 1663 2728 2870 3434 3603 6063 6694 |
| 5182 5622 5828 | 7702 9158 9466 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0119 1295 3029 4531 6112 7579 8821 | 0005 1215 3256 4904 6185 7433 8883 |
| 0145 1354 3055 4675 6193 7657 8829 | 0037 1307 3408 4906 6221 7460 8960 |
| 0192 1408 3139 4838 6372 7792 8897 | 0089 1414 3479 4947 6360 7648 9011 |
| 0201 1659 3164 5089 6393 7831 9040 | 0098 1416 3497 5045 6473 7684 9226 |
| 0260 1704 3174 5132 6470 7859 9412 | 0119 1421 3548 5219 6695 7900 9372 |
| 0268 1892 3217 5157 6530 7969 9419 | 0128 1682 3556 5227 6699 8072 9376 |
| 0279 2187 3376 5174 6547 8034 9643 | 0275 2334 4063 5240 6803 8176 9527 |
| 0372 2250 3421 5233 6622 8282 9745 | 0555 2337 4095 5348 6842 8209 9676 |
| 0374 2276 3425 5469 6651 8481 9871 | 0587 2403 4141 5538 6967 8224 9677 |
| 0650 2567 3651 5583 6665 8495 9965 | 0650 2448 4312 5682 6988 8317 9687 |
| 0875 2797 3857 5773 6982 8512 | 0667 2453 4506 5694 7010 8633 |
| 0891 2851 4161 5829 6992 8592 | 0745 2534 4517 5725 7020 8712 |
| 1117 2874 4176 5830 7139 8596 | 0904 2769 4678 5866 7101 8726 |
| 1244 2884 4316 5914 7191 8804 | 1073 2856 4717 5888 7344 8819 |
| 1251 2934 4330 5990 7219 8814 | 1091 3047 4763 6073 7351 8851 |

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:24/02/23

| SWARNALAXMI SERIES Dr No:175 | DAY - LION SERIES Dr No:34 |
|---|---|
| 1st Prize Rs.50000/- 913720 | 1st Prize Rs.50000/- 523445 |
| 2nd Prize Rs.7000/- 46847 | 2nd Prize Rs.7000/- 34963 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13446 24233 35331 35729 46156 | 12741 23160 23775 34355 45857 |
| 57768 68349 79424 81809 92501 | 56439 67306 78545 89289 91253 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1085 1179 2061 2076 2107 3253 3459 | 0694 0892 2627 3918 3929 4265 4433 |
| 6671 8210 8441 | 6387 9315 9544 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1404 2815 4010 4625 4697 6117 8596 | 0885 1066 1491 2871 3203 4483 4841 |
| 8685 9607 9701 | 5512 5685 6716 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0069 1304 2483 4325 6155 7902 9083 | 0001 1321 3273 4641 5792 7318 8688 |
| 0241 1364 2487 4374 6208 8020 9114 | 0009 1421 3741 4735 5849 7351 8826 |
| 0255 1366 2548 4503 6416 8116 9178 | 0351 1523 3763 4890 6028 7423 8921 |
| 0333 1411 2559 4520 6475 8123 9223 | 0404 1691 3788 4901 6282 7653 9205 |
| 0342 1495 2705 4623 6580 8124 9304 | 0462 1734 3828 4955 6306 7711 9247 |
| 0522 1507 2897 4978 6585 8126 9451 | 0517 2253 3874 4972 6345 7737 9361 |
| 0642 1719 2931 5100 6796 8186 9509 | 0570 2374 3989 5040 6531 7750 9504 |
| 0702 1845 3644 5453 6798 8276 9522 | 0571 2423 4017 5326 6723 7902 9546 |
| 0797 1870 3806 5497 7051 8354 9866 | 0690 2539 4054 5334 6787 8000 9734 |
| 0825 1972 3841 5611 7054 8723 9997 | 1043 2609 4280 5378 6840 8124 9739 |
| 0875 1978 3901 5760 7508 8779 | 1089 2667 4327 5422 6875 8224 |
| 0931 2009 4068 5820 7692 8784 | 1090 2708 4328 5470 6985 8410 |
| 1206 2123 4069 5838 7806 9067 | 1185 2994 4456 5551 6998 8413 |
| 1264 2175 4071 5877 7852 9076 | 1194 3181 4500 5701 7014 8446 |
| 1286 2261 4193 5996 7879 9079 | 1288 3231 4538 5746 7193 8605 |

# కేంద్రంగా తెలంగాణ

≫ స్తుంది. ఈ సదస్సును మంత్రి కె.తారకరామారావుప్రారంభించారు. అనంతరంమంత్రి మాట్లాడుతూ కోవిడ్ 19 మహమ్మారి ప్రతి ఒక్కరికి సహకరించుకోవడంలోని ఆవశ్యకత, ప్రజా సంక్షేమంపై దాని ప్రభావాన్ని గురించి వెల్లడించింది. మానవ జాతికి అత్యంత ప్రమాదకరమైన ఆరోగ్య సవాల్‌ను అధిగమించడానికి ప్రపంచమంత ఏకమైన వేళ ఇది మరింతగా కనిపించిందన్నారు. బయో ఏసియా సదస్సు నేపథ్యమైన అడ్వాన్సింగ్ ఫర్ ఓన్ అనేది ఈసహాకారపు స్ఫూర్తిని వేడుక చేస్తుందన్నారు. మానవజాతి వికాసాన్ని ప్రోత్సాహిస్తుందన్నారు. బయోఆసియా ఎదుగు తున్న తీరు ఆనందకరంగా ఉందన్నారు. తెలంగాణ, భారత దేశంలో లైఫ్ సైన్సెస్ అభివృద్ధికి ఇది అత్యంత కీలకమైన పాత్రను పోషిస్తుందన్నారు.

లైఫ్ సైన్సెస్ పరిశ్రమలో తెలంగాణ ప్రగతి గురించి వివరించారు. 2030 నాటికి ఈ రంగపు విలువను రెట్టింపు చేసి 100 బిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలనే లక్ష్యం చేరుకుంటామన్నారు. అయితే 2022లోనే మేము లైఫ్‌సైన్స్ రంగంలో 80 బిలియన్ డాలర్ల మైలురాయిని చేరుకున్నామని వెల్లడించామన్నారు. ప్రస్తుతం వేగంతోనే వెళితేనే 2025 నాటికి మేము 100 బిలియన్ డాలర్ల మైలురాయిన చేరుకోగలమనే నమ్మకంతో ఉన్నామన్నారు. అంటే ఎన్నికల షెడ్యూల్‌కు ఐదు సంవత్సరాల ముందే అనుకున్న లక్ష్యాలను చేరుకోగలమన్నారు. లైఫ్‌సైన్స్ పరిశ్రమ భవిష్యత్తు పునరాకృతి కల్పించే వినూత్న అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రపంచపు హెల్త్ టెక్ పక్కాగా హైదరాబాద్‌ను నిలిపేందుకు తగిన కార్యక్రమాలను రూపొందించబోతున్నామన్నారు.

# ఎంసెట్ దరఖాస్తులు

≫ విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియూ విసి ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డి, తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, ఎంసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ బి డీన్ కుమార్, పిజిఇసెట్-2023 కన్వీనర్ బి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ మే 7 నుంచి 9 వరకు ఇంజనీరింగ్ పరీక్షలను.. మే 10, 11 తేదిల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. నోటిఫికేషన్‌ను ఈ నెల 28న జారీచేస్తామన్నారు. ఈ ఏడాది కూడా ఇంటర్మీడియట్ మార్కులకు ఎంసెట్‌లో వెయిటేజీ లేదని స్పష్టం చేశారు. అయితే ఎంసెట్ పరీక్ష రాయాలంటే మాత్రం ఇంటర్మీడియట్‌లో 45 శాతం మార్కులు వచ్చి ఉండాలనే నిబంధన యధావిధిగా కొనసాగుతుందన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులందరూ బాగా కష్టపడి చదవాలని పిలుపునిచ్చారు. ఈ నెల 28న నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. మార్చి 3 నుంచి ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రూ. 500గా నిర్ణయించగా.. ఇతరులకు రూ. 900గా నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు విద్యార్థులు రెండు పరీక్షలను రాయాలనుకుంటే రూ. 1000 చెల్లించాలని.. అదే ఇతరులు రెండు పరీక్షలను రాయాలనుకుంటే మాత్రం రూ. 1800 చెల్లించాలని సూచించారు. విద్యార్థులు తమ దరఖాస్తులను ఎడిట్ చేసుకోవడానికి ఏప్రిల్ 12 నుంచి 14 వరకు అవకాశం కల్పించారు. అపరాధ రుసుం రూ. 250తో ఏప్రిల్ 15 వరకు.. రూ. 500తో ఏప్రిల్ 20 వరకు, రూ. 2500తో ఏప్రిల్ 25 వరకు, రూ. 5000 అపరాధ రుసుంతో మే 2 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఏప్రిల్ 30 నుంచి విద్యార్థులు తమ హాల్ టికెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఇంజనీరింగ్ పరీక్షలను మే 7 నుంచి 9 వరకు రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నాం 3 గంటల నుంచి 6 గంటల వరకు మరో సెషన్‌ను కొనసాగిస్తారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను మే 10, 11 తేదిల్లో నిర్వహిస్తారు. ఈ ఏడాది బీఎస్సీ నర్సింగ్‌లో ప్రవేశాలను కూడా ఎంసెట్ ద్వారానే చేపట్టనున్నట్లు ప్రొఫెసర్ లింబాద్రి తెలిపారు. ఎంసెట్-2023 పరీక్షలను తెలంగాణతోపాటు ఎపిలోనూ నిర్వహించనున్నారు. తెలంగాణలో 16 రీజినల్ సెంటర్లలోనూ.. ఎపిలో కర్నూల్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరు రీజినల్ కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

**గత మూడు సంవత్సరాల్లో ఎంసెట్‌కు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు..**

2020 సంవత్సరంలో ఇంజనీరింగ్‌కు 1,43,265 మంది.. అగ్రికల్చర్, ఫార్మసీకి 78,981 మంది కలిపి 2,22,246 మంది దరఖాస్తు చేసుకున్నారు. 2021లో ఇంజనీరింగ్‌కు 1,64,963 మంది.. అగ్రికల్చర్, ఫార్మసీకి 86,641 మంది కలిపి 2,51,604 మంది దరఖాస్తు చేసుకున్నారు. గత ఏడాది 2022లో ఇంజనీరింగ్‌కు 1,72,238 మంది దరఖాస్తు చేసుకోగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 94,476 మంది కలిపి 2,66,714 మంది దరఖాస్తు చేసుకున్నారు.

**పిజిఇసెట్-2023 షెడ్యూల్ వివరాలు..**

ఈనెల 28న నోటిఫికేషన్‌ను జారీచేయనున్నారు. మార్చి 3నుంచి ఏప్రిల్ 30వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు దివ్యాంగులకు ఫీజు రూ. 600గా నిర్ణయించగా.. ఇతరులకు రూ. 1100గా నిర్ణయించారు. విద్యార్థులు తమ దరఖాస్తులను ఎడిట్ చేసుకోవడానికి మే 2 నుంచి 4 వరకు అవకాశం కల్పించారు. అపరాధ రుసుం రూ. 250తో మే 5 వరకు.. రూ. 100తో మే 10 వరకు, రూ. 2500తో మే 15 వరకు, రూ. 5000 అపరాధ రుసుంతో మే 24 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. మే 21 నుంచి విద్యార్థులు తమ హాల్ టికెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. పరీక్షలను మే 29 నుంచి జూన్ 1 వరకు నిర్వహిస్తారు. పరీక్షలను హైదరాబాద్, వరంగలన రీజినల్ కేంద్రాల్లో మాత్రమే నిర్వహించనున్నారు.

## వారం - వర్జ్యం

**25-2-2023 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
షష్ఠి తె.04-42; అశ్విని ఉ.07-59
వర్జ్యం సా.05-39 ల 07-15
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన పనుల్లో ప్రతికూలతలు. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** ధన లాభాలుంటాయి. పనులు సకాలంలో పూర్తవుతాయి.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులధికం. సమస్యలుంటాయి.

**కర్కాటకం:** సామాన్య ధన లాభం. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**సింహం:** సంతోషంగా గడుస్తుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కన్య:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. కలహాలకు అవకాశం.

**తుల:** మానసిక శ్రమకు లోనవుతారు. సామాన్య ధన లాభాలుంటాయి.

**వృశ్చికం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ప్రయత్నం ఫలిస్తుంది.

**ధనుస్సు:** శుభ కార్య ప్రయత్నం ఫలిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మకరం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. ముఖ్యమైన సమస్యలు పరిష్కారం.

**కుంభం:** బ్యాంకు రుణాలు లభిస్తాయి. సమస్యలుంటాయి.

**మీనం:** రుణాలు వసూలవుతాయి. జాయింటు వ్యవహారాలు పరిష్కారం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

